


# స్వర్ణ చతుర్భుజి

- కొల్లూరి సోమశంకర్

నేనో ప్రవాసాంధ్రుడిని. అమెరికాలో స్థిరపడి అప్పుడే నలభై ఏళ్ళు దాటి పోయాయి. ఎప్పుడో పదిహేను సంవత్సరాల క్రితం అమ్మా, నాన్నా, చెల్లీ విశాఖ పట్నంలో రోడ్డు ప్రమాదంలో చనిపోయినప్పుడే ఇండియాకి రావడం. తర్వాత మళ్ళీ రాలేదు. డాక్టరుగా న్యూజెర్సీలో నేను చాలా బిజీ! పైగా ఇంక అక్కడ ఎవరున్నారులే అన్న నిరాసక్తత ఆంధ్రదేశానికి నన్ను దూరంగా ఉండేలా చేసింది.

అమెరికాలో డబ్బు, పేరు బాగానే సంపాదించాను. భారత దేశానికి, అందులోను నా రాష్ట్రానికి ఏదైనా చేయాలన్న కోరిక నా మనసులో కలిగింది. ఇండియాలో ఎప్పుడైనా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, ప్రధానమంత్రి సహాయనిధికి ఎంతో కొంత డబ్బు పంపుతుండేవాడిని. అయితే ఇలాంటి చిన్న చిన్న సహాయ కార్యక్రమాలు కాకుండా, ఏదైనా నిర్మాణాత్మక కార్యక్రమంలో పాలు పంచుకోవాలనే ఉద్దేశ్యం నాకు కలిగింది.

భారతదేశానికి సహాయపడాలంటే ఎన్నో రంగాలు! ఏ రంగమైతే ప్రజలకు నేరుగా లాభం చేకూరుతుందా అని ఆలోచిస్తుంటే. "మౌలిక వసతుల కల్పన" అందులోను "రోడ్ల

నిర్మాణం తగిన రంగమని స్ఫురించింది. పైగా నేను నా కుటుంబ సభ్యులని పోగొట్టుకున్నది కూడా రోడ్డు మీదే కదా! ఇలా నా ఆలోచనలు కొనసాగుతుండగా, నా దృష్టి టేబుల్‌పై ఉన్న ఓ పాత ఫోటోపై పడింది. దాంతో నేను జ్ఞాపకాలలోకి వెళ్ళిపోయాను. మాది విశాఖ జిల్లా గోకులపాడు! ఎంతో అందమైన గ్రామం. పచ్చటి పొలాలు, ఊరి మధ్య చెరువు, ఊరు మొదట్లో పెద్ద కొండ, ఊరి చివర చింత తోపు... ఇలా ఎన్నో అందమైన ప్రదేశాలను కలి ఉండేది మా ఊరు. మా ఊరి కొండ దూరం నుంచే కనిపిస్తూ, ఒక గుర్తుగా ఉండేది. మేము ఎప్పుడైనా వేరే ఊరు వెళ్ళి తిరిగి వస్తుంటే, ఆ కొండ కనబడగానే, మా ఊరు వచ్చేస్తోందన్న ఆనందం మాలో ఉరకలు వేసేది. ఆ కొండపైన కుంకుడు చెట్లు ఉండేవి. మా గ్రామంలో ఆడవాళ్ళు అప్పుడప్పుడు ఆ కొండెక్కి కుంకుడు కాయలు మోసుకొచ్చేవారు. ఇక మా ఊరి చెరువులో ఈత కొడుతూ, స్నేహితులతో ఆడిన రోజులు నేనిప్పటికీ మరువలేను. మా ఇల్లు చింతతోపుకీ దగ్గరగా ఉండేది. అది పేరుకే చింత తోపు అయినా, లోపల అన్ని రకాల చెట్లు ఉండేవి. జామ చెట్టు ఎక్కి నేను పళ్ళు కోసుకునేవాణ్ణి! మా స్నేహితులం అందరం కలసి కోతికొమ్మచ్చి ఆడేవాళ్ళం. అప్పటి మా జీవితం ప్రకృతితో పూర్తిగా మమేకమై ఉండేది. ఇంతలో "మే ఐ కమిన్ డాక్టర్" అంటూ ఓ పేషెంట్ తలుపు తట్టడంతో నేను వర్తమానంలోకి వచ్చాను.

❋ ❋ ❋


ఓ రోజు పొద్దున్నే టిఫిన్ తింటూ, టి.వి. చూస్తున్నాను. భారతదేశంలో ఏదో మెగారోడ్ ప్రాజెక్టు ప్రారంభమవుతోందని సి.ఎన్.ఎన్ ఛానల్‌లో చెప్పారు. వెంటనే నా పి.ఎ.కి ఫోన్ చేసి ఆ ప్రాజెక్టు వివరాలు సేకరించమని చెప్పాను. ఆమె సాయంత్రానికల్లా నాకు ఆ ప్రాజెక్టు గురించిన అన్ని విషయాలు సేకరించి, నీట్‌గా టైప్ చేసి ఇచ్చింది. భారతదేశంలో నేషనల్ హైవే డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (NHDP) భాగంగా, ఢిల్లీ - కలకత్తా - చెన్నై - ముంబయి నగరాలను కలుపుతూ భారీ రహదారిని నిర్మిస్తున్నారు. ఈ రహదారి పేరు స్వర్ణ చతుర్భుజి. ఇది పూర్తయితే, భారత దేశానికి ఏటా 8 వేల కోట్లు ఆదా అవుతుంది. అంతే కాక ఈ పథకం వల్ల 18 కోట్ల 30 లక్షలమందికి పనిదినాల ఉపాధి కలుగుతుంది. సిమెంటు, ఉక్కుతో పాటు అనేక పరిశ్రమల పునరుద్ధరణకి ఈ పథకం ఇతోధికంగా తోడ్పడుతుంది.

ఇదో బృహత్ ప్రణాళిక అని గ్రహించాను. దీన్ని జాగ్రత్తగా అమలు చేస్తే, దేశంలోని నాలుగు మహా నగరాల మధ్య రవాణా ఎంతో సులభమవుతుందని అర్థమైంది. పైగా జాతీయ రహదారుల పక్కనే ఉండే గ్రామాలు కూడ అభివృద్ధి చెందుతాయి. విశాలమైన నాలుగు/ఆరు వరుసల రోడ్లవల్ల రద్దీ తగ్గి, ప్రమాదాలు కూడ తగ్గుముఖం పడతాయి. ఈ ప్రాజెక్టు నాకు బాగా నచ్చింది. దీంట్లో పెట్టుబడులు పెడితే మంచిదని నాకు తెలిసిన ప్రవాసాంధ్రులందరికీ చెప్పాను. అందరం సమావేశమై చర్చించాము. ఎక్కువ మంది నా అభిప్రాయంతో ఏకీభవించారు. తర్వాత కొద్ది రోజులలోనే మేమందరం కలిసి భారత దేశపు "జాతీయ రహదారుల అభివృద్ధి కార్యక్రమం (NHDP)" విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల రూపంలో భారీగా మదుపు చేశాం. తర్వాత ఓ ఆర్నెల్ల పాటు ఈ ప్రాజెక్టు ఎలా సాగుతోందని, ఆంధ్రాలో ఏయే రోడ్లు అభివృద్ధి చేస్తున్నారనే విషయాలు మా తీరిక వేళల్లో ఇంటర్‌నెట్‌లో చూస్తుండేవాళ్ళం. రోడ్డు నిర్మాణంలో అక్కడక్కడ అవినీతి జరుగుతోందని, ఒక ఇంజనీర్‌ని హత్యచేశారని తెలిసి బాధపడ్డాం. భారత దేశంలో అవకతవకలు మామూలే అని సరిపెట్టుకున్నాం. చూస్తుండగానే కాలచక్రం ఇట్టే తిరిగి, మూడు సంవత్సరాలు గడిచిపోయాయి.

❋ ❋ ❋

ఒకరోజు నాకు ఆంధ్రా మెడికల్ కాలేజి పాత విద్యార్థుల సంఘం నుంచి ఉత్తరం వచ్చింది. వాళ్ళు ఏర్పాటు చేస్తున్న ఓ సమావేశంలో పాల్గొనవలసిందిగా కోరుతూ పంపిన ఆహ్వానమది. తేదీ చూసుకుంటే ఇంకా రెండు నెలల సమయం ఉంది. నా అంగీకారం తెలిపితే, తగిన ఏర్పాట్లు చేసుకుంటామని, కాబట్టి ముందుగానే తెలియజేయాల్సిందిగా కోరారు. నాకు కూడా ఓ సారి ఆంధ్రప్రదేశ్ వెళ్ళి రావాలనిపించింది. మా ఊరి అభివృద్ధిని

## ఎలక్ట్రిక్ ఆటోరిక్షాలు



హైడ్రోజిన్ కార్ల గురించి విన్నాము. ఇప్పుడు విద్యుత్ శక్తితో నడిపే ఆటోరిక్షాలు రానున్నవి త్వరలో. దీని వెనుక ఒక చిన్న కథ ఉంది. అసలు కథ ఆస్ట్రేలియాలో ఎన్‌టి యూనివర్సిటీలో ఆరంభమయింది. అక్కడ కొందరు ఆక్సియల్ ఫ్లక్స్ మోటార్‌ని (ఏఎఫ్‌ఎమ్) కనిపెట్టారు. దీని విశేషమేమంటే ఈ మోటర్‌ని వాహనం ఆక్సిల్ మీద నేరుగా ఎక్కించి ఏవిధమైన గేర్లు లేకుండా వాహనాన్ని నడపవచ్చు. పైగా మోటారు విద్యుత్ శక్తి మీద నడుస్తుంది. కానీ వీరు ఎదుర్కొన్న సమస్య ఏమంటే మోటర్ సామర్థ్యం (ఎఫిషియన్సీ) వాహనానికి అవసరమయినంత లేకపోవటమే. ఈ పరిస్థితిలో అమెరికాలో వాషింగ్టన్ యూనివర్సటీ, వర్జీనియాలో రిసెర్చి చేస్తున్న ముగ్గురితో కూడిన ఒక బృందం ఈ మోటర్‌ని కొనుక్కుని దానిమీద రిసెర్చి ఆరంభించారు. చివరికి వారి రిసెర్చి ఫలించి మోటర్ సామర్థ్యాన్ని 95 శాతానికి పెంచగలిగారు. కానీ వారు స్థాపించిన కంపెనీ (ఎన్‌జిఎమ్) ఆర్థిక ఇబ్బందులలో చిక్కుకుని దివాలా తీసింది. ఈ పరిస్థితి గమనించి బజాజ్ మోటర్‌సైకిల్ కంపెనీ యజమాని రాహుల్ బజాజ్ 5 మిలియన్ డాలర్లు ఇచ్చి ఆ మోటర్ పేటెంట్ ఆ కంపెనీ నుంచి కొని దాని తయారీకి పూణెలో ఒక పెద్ద ఫ్యాక్టరీ ప్రారంభించారు. ప్రథమంగా ఆయన ఆటోరిక్షా తయారీ మీద తన దృష్టి మళ్ళించారు. ఒక్కసారి చార్జి చేస్తే 130 కిలో మీటర్లు వెళ్ళే సామర్థ్యం కలిగిన ఈ రిక్షా ఖరీదు 1.5 లక్షల రూపాయలు. దీనికి గేర్లు లేవు, శబ్దం ఉండదు, వాతావరణ కాలుష్యం అసలే ఉండదు. ఈ మోటర్ సైకిళ్ళతోబాటు కార్లు కూడా తయారుచేయాలని బజాజ్ సంకల్పం. ఇందులో ఇంకొక విశేషమేమంటే అమెరికాలో ఈ మోటర్ మీద రిసెర్చి చేసిన ముగ్గురి బృందంలో ఇద్దరు భారతీయులు అవటమే. వారి పేర్లు ప్రొఫ్. నబీ బెడేవి (భారత ముస్లిమ్) మరియు అనుభవ్ శేథీ. మూడవ వ్యక్తిపేరు ఎరిక్ తాకమూర (జపాన్).

– వి.కె. మోహన్

కళ్ళారా చూడాలనుకున్నాను. ఆ సమావేశానికి తప్పక వస్తానని నిర్వాహకులకు తెలియజేశాను.

❋ ❋ ❋

న్యూజెర్సీ నుండి ముంబయికి, అక్కడ్నించి హైదరాబాదుకి, అక్కడ్నించి విశాఖపట్నంకి విమానంలో చేరాను. నాకు హోటల్ గ్రీన్ పార్క్‌లో బస ఏర్పాటు చేశారు. సమావేశం ఏ ఆటంకాలు లేకుండా ముగిసింది. నా ప్రెజెంటేషన్‌కి మంచి స్పందన వచ్చింది. కొంతమంది పాతమిత్రులు కలిసారు. ఎన్నెన్నో జ్ఞాపకాలు దొర్లాయి. మర్నాడు పొద్దున్న రానుపోనూ టాక్సీ మాట్లాడుకుని మా ఊరు బయల్దేరాను.

సిటీ లిమిట్స్ దాటి హైవే పైకి రాగానే, రోడ్డు ఎగుడుదిగుడులు లేకుండా సాఫీగా ఉండడం చూసి సంతోషించాను. చాలా చోట్ల నాలుగు వరుసల్లో రోడ్ల నిర్మాణం ఇంకా పూర్తవలేదు. కాని జరుగుతున్న పని నాకు సంతృప్తినిచ్చింది. అయితే కూలీలు తక్కువ, యంత్రాలు ఎక్కువ ఉండడం గమనించాను. నా ప్రయాణం హాయిగా సాగుతోంది.

మా ఊరు సమీపిస్తున్నా, ఇంకా కొండ కనిపించలేదు.

ఆశ్చర్యపోయి, నేను డ్రైవర్‌ని అడిగాను - "ఇక్కడ కొండ ఉండాలి కదా" అని.

"స్వర్ణ చతుర్భుజి రోడ్డు నిర్మాణంలో భాగంగా కొండని తొలిచేశారండి! ఆ రాళ్ళతోనే ఈ రోడ్డును నిర్మించారు" అని జవాబిచ్చాడు డ్రైవర్.

నా గుండె కలుక్కుమంది. మా ఊరికి "కొండగుర్తు"గా ఉన్న ఆ కొండ నేడు కేవలం ఓ గుర్తుగా, జ్ఞాపకంగా మిగిలిపోయింది.

ఇంకొంచెం ముందుకి వెళ్ళగానే, రోడ్డు ఎత్తు పెరగసాగింది. పొలాల మధ్యగా మట్టి పోసి చాలా ఎత్తున రోడ్డు నిర్మించారు. ఒక జంక్షన్ వద్ద ఆపి, "సార్, ఇదే గోకులపాడు. మీరేవైపు వెళ్ళాలి? ఉత్తరం వైపా? దక్షిణం వైపా?" అని అడిగాడు డ్రైవర్.

నేను విస్తుపోయాను.

"అదేంటి, ఊరంతా ఒకటే కదా! ఊరి చెరువు దగ్గరికి తీసుకెళ్ళు. అక్కడ దిగుతాను" అన్నాను.

సైకిల్‌పైన వెడుతున్న ఓ కుర్రాడిని ఆపి, 'చెరువెక్కడ' అని డ్రైవర్ అడిగాడు.

"ఇక్కడ చెరువేదీ లేదు" అని చెప్పి ఆ కుర్రాడు వెళ్ళిపోయాడు.

టాక్సీని ఇంకొంచెం ముందుకి తీసుకువెళ్ళమన్నాను. అక్కడ రోడ్డుకి ఒకవైపు చిన్న చిన్న హోటళ్ళు రెండు ఉన్నాయి. ఊర్లోకి వెళ్ళడానికి, రోడ్డు కిరువైపులా మెట్లు ఉన్నాయి. "నువ్వు వెళ్ళి అన్నం తినేసి రా" అని డ్రైవర్‌కి చెప్పి నేను టాక్సీ దిగాను. మెట్లు దిగి ఊర్లోకి నడిచాను. మా ఊరేం మారలేదు. హైవే నుంచి స్కూలు వరకు ఉన్న రోడ్డు మాత్రమే సిమెంటు రోడ్డు. మిగతావన్నీ మట్టి రోడ్లే. పరిసరాలన్నీ అపరిశుభ్రంగా ఉన్నాయి. చాలా వరకు పూరిళ్ళే, కాని అక్కడక్కడ పెంకుటిళ్ళు, ఒకటి రెండు డాబా ఇళ్ళు కనిపించాయి. ఒకటి రెండు డిష్ యాంటినాలు ఉన్నాయి.

## తప్పదు మరి!



**పాప్** సింగర్‌గా రాణిస్తూ కొత్త హీరోయిన్లతో సైతం పోటీపడి మరీ ఎక్స్‌పోజింగ్ చేయగల గాయని, నటి వసుంధరా దాస్ మొదటిసారిగా 'అదా-విల్ కిల్ యూ' హిందీ సినిమాలో నటిస్తోంది. ఇందులో హీరో రాజీవ్‌సింహ్‌తో కలిసి గరమ్ గరమ్ పడకసీన్లలో నటించినట్లు బోగట్టా! గతంలో తమిళంలో ఆమె నటించిన సినిమాలకు ప్రశంసల కన్నా, విమర్శలే ఎక్కువగా వచ్చాయి. మరి ఈ సినిమా తరువాత ఏమౌస్తాయో చూద్దాం!

ఊరి పెద్ద నీలకంఠం గారింటికే వెడదామనుకుని, అక్కడ కనబడ్డ ఓ ముసలతన్ని అడిగాడు.

"నీలకంఠం బాబా? ఆయనెప్పుడో పోయాడు. వాళ్ళ కొడుకు ఈ ఊర్లో ఆస్తులన్నీ అమ్ముకుని ఐదరాబాదులో ఉంటున్నాడు" అని చెప్పాడతను. చిన్నప్పుడు నాతో పాటు చదువుకున్న మిత్రుడు 'ఈశ్వరుడి' గురించి వాకబు చేశాను. అతడు అటువైపు ఊరిలో ఉంటున్నాడట. మెట్లెక్కి, రోడ్డు దాటి, అటువైపు కిందకి దిగాను. ఈ వైపు ఊరు మరీ దారుణంగా ఉంది. మురికి గుంటల్లో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఈశ్వరయ్య ఇల్లు అదే ఈశ్వరుడి ఇల్లు సులభంగానే కనుక్కున్నాను. నీరసపడి, శుష్కించి ఉన్న ఈశ్వరుడు మొదట నన్ను గుర్తించలేదు. నేను పరిచయం చేసుకున్నాక మాత్రం ఆనందం పట్టలేకపోయాడు. తమ రేకుల ఇంట్లోకి తీసుకెళ్ళి, మర్యాదలు చేశాడు. కుశల ప్రశ్నలయ్యాక, ఊరి సంగతులు అడిగాను. అప్పటిదాక ఆనందంగా ఉన్న ఈశ్వరుడి ముఖం మాడిపోయింది.

గట్టిగా నిట్టూర్చి, "ఏమడుగుతావు లేరా, ఊరి గురించి పట్టించుకునేవారే లేరు. చింతల తోపు కొట్టేసి, అక్కడ చక్కెర ఫ్యాక్టరీ పెట్టారు. చుట్టుపక్కల చెరకు బాగా పండుతుండడంతో, ఫ్యాక్టరీ కొన్నాళ్ళు బాగానే నడిచింది. మనవాళ్ళకీ కొందరికి ఉద్యోగాలు కూడా ఇచ్చారు. కాని ఫ్యాక్టరీ వదిలే రసాయనాలతో ఊరి చెరువు నిండిపోయింది. అప్పట్నించి ఆ నీరు వాడడం మానేసాం. తర్వాత నష్టాలంటూ ఫ్యాక్టరీ మూసేసారు. చెత్తా చెదారంతో చెరువు నిండిపోయింది. మూడేళ్ళ క్రితం అది పూర్తిగా ఎండిపోయింది. ఓ చుక్క నీరు కూడా లేదు. ఇదిగో ఈ మధ్య అదేదో బంగారు రోడ్డు పథకమో, వెండి రోడ్డు పథకమో అంటూ ఊరిని రెండుగా చీల్చేశారు. పైగా ఇది కలకత్తాకి దగ్గర దారట. 70 కిలోమీటర్లు తగ్గుతుందట. పొలాల మధ్యగా మట్టి పోసి, ఎత్తుగా రోడ్డు వేస్తున్నారు. అసలే ఊరు రెండు ముక్కలైందని బాధపడుతుంటే, ఒకరి ముఖాలు ఒకరికి కనబడకుండా, ఓ ఇనుప తెరలా ఈ రోడ్డు ఒకటి! రోడ్డే కాదురోయ్! మనుషులు కూడా రెండుగా చీలిపోయారు. ఇటువైపు వాళ్ళు ఒక పార్టీ, అటువైపు వాళ్ళు ఇంకో పార్టీ. మొన్న ఎన్నికలప్పుడు కొట్టుకు చచ్చారు...." అంటూ దగ్గు తెర రావడంతో ఆపాడు ఈశ్వరుడు.

"కాని ఈ రహదారి పథకం మంచిదేగా, రోడ్లవి బాగుపడ్డాయి" అని అన్నాను నేను.

"త్వరగా చెడిపోయే తమ సరుకులను వేగంగా వేరే ఊర్లకి చేరవేయాలనుకునే విదేశీ కంపెనీలకి ఈ రోడ్లు లాభకరం. అద్దంలా మెరిసిపోతూ, నున్నగా పాదరసంలా జారిపోతూ గంటకి వంద కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయే వాహనాలతో హైవే బాగుంది. కాని కొంచెం లోపలికి వచ్చి, గ్రామాలలో చూస్తే అసలు పరిస్థితి తెలుస్తుంది. మావన్నీ గతుకులతో నిండిన రోడ్లే. అసలు దేశంలోని

మొత్తం రోడ్లలో జాతీయ రహదార్లు కేవలం 1.8 శాతమేనట. అటువంటప్పుడు వీటి మీదే దృష్టి కేంద్రీకరించి, మిగతా రోడ్లను అంతగా పట్టించుకోకపోడం ఏం సబబు?" నిస్పృహగా అన్నాడు ఈశ్వరుడు.

"మరి పంటల సంగతి ఏమిటి?" అని అడిగాను నేను.

"ఏడాదికి రెండు సార్లు వరివేసే రోజులు ఎప్పుడో పోయాయి. ఇక్కడ వర్షాలు అస్సలు లేవు. వరి కోసం వేలం వెర్రిగా బోర్లు తవ్వించుకున్నారు. చాలా వాటిల్లో నీళ్ళు పడలేదు. మోటార్లు పెట్టుకున్నారు. కరెంట్ సరఫరా అంతంత మాత్రమే, దానికి తోడు బిల్లులు గూబ గుయ్యిమనిపిస్తున్నాయి. అందరూ వరే పండిస్తుంటే, వచ్చిన కొద్దిపాటి దిగుబడికీ సరైన ధర పలకడం లేదు. వర్షాభావ పరిస్థితుల వల్ల ఇకపైన పొలాల్లో మొక్కజొన్న వేస్తారట. దీనికి నీళ్ళు పెద్దగా అక్కర్లేదట. కోళ్ళ దాణాకీ పనికొస్తుంది. ఈ విత్తనాలను ప్రతిసారి వరంగల్ దాక వెళ్ళి తెచ్చుకోవాల్సి వస్తోంది. ఇక్కడే పండిస్తే, ప్రయాణం ఖర్చులు కూడా కలిసొస్తాయి అని అంటున్నారు. చూడాలి. ఏం చేస్తారో...." అని చెప్పుకొచ్చాడు ఈశ్వరుడు.

నేను ఆలోచనల్లో మునిగిపోయాను. ఎప్పుడు ఏర్పాటు చేశారో గమనించలేదు కాని కొద్ది సేపటికే వాళ్ళ ఆవిడ మా ఇద్దరినీ భోజనానికి పిలిచింది. ఆవిడ ఎంతో ఆప్యాయంగా వడ్డించిన గుత్తి వంకాయ కూర, సొరకాయ మజ్జిగ పులుసు, గోంగూర పచ్చడితో తృప్తిగా భోంచేశాను.

కాసేపు విశ్రాంతి అనంతరం, మళ్ళీ కబుర్లలో పడ్డాం. వాడు నా సంగతులు అడిగాడు. నేను మా ఊర్లో చదువయ్యాక, విశాఖపట్నంలో మా బాబాయి దగ్గరికీ వెళ్ళడం, అక్కడ మెడిసిన్ చదివి అమెరికాకి వెళ్ళడం అన్నీ వివరించాను. అక్కడే పెళ్ళి చేసుకోడం, కూతురు పుట్టడం చెప్పాను. ఇంతలో నా దృష్టి అక్కడ దండవేసి ఉన్న ఫోటోలోని యువకుడిపై పడింది.

"ఎవరా అబ్బాయి" అని అడిగాను.

అప్పటిదాకా అక్కడ కూర్చుని మా మాటలు వింటున్న ఈశ్వరుడి భార్య ఒక్కసారి భోరుమంది. కళ్ళలో నీళ్ళు తుడుచుకుంటూ పక్కగదిలోకి వెళ్ళిపోయింది.

"వాడు మా ఒక్కగానొక్క కొడుకు. ఇక్కడే వ్యవసాయం చేసుకునేవాడు. సాగు నీరు లేకపోడం, వరి గిట్టుబాటు కాకపోడంతో రెండేళ్ళ క్రితం, ఎవరేం చెప్పినా వినకుండా ప్రయోగం అంటూ వరికి బదులు పత్తి వేశాడు. అసలా భూమిలో పత్తి పండుతుందా లేదా అని కూడా పరీక్షించలేదు. ఎలాగైనా లాభాలు తెచ్చుకోవాలని, అప్పుచేసి మరీ పత్తి వేశాడు. అవి నకిలీ విత్తనాలయ్యేసరికి, పంట చేతికి రాక బాగా నష్టం వచ్చింది. చేసిన అప్పులు తీర్చలేక... ఆత్మహత్య చేసుకున్నాడు." అంటూ విలపించాడు ఈశ్వరుడు. నేను ఈశ్వరుడిని ఓదార్చసాగాను. కొద్ది సేపటికి వాడు మామూలు మనిషయ్యాడు.



చెన్నైలో ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంగా తెలుగుతల్లి చిత్ర పటానికి పూమాల సమర్పిస్తున్న శ్రీమతి ఝాన్సీ, గుడిమెట్ల చెన్నయ్య, పేరిశెట్ల భాస్కరుడు తదితరులు

"మరి మీ కోడలు?" అని అడిగాను.

"ఇక్కడే "వెలుగు పథకం"లో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ గా పనిచేస్తోంది. ఆ పిల్ల తెచ్చే జీతం రాళ్ళే మాకిప్పుడు ఆధారం..." అని అన్నాడు ఈశ్వరుడు నెమ్మదిగా. నేను హతాశుడనయ్యాను.

టీవీల్లోనూ, వెబ్‌సైట్లలోను చూసిందల్లా నమ్మి నేను భారతదేశం నిజంగానే వెలిగిపోతోందని అనుకున్నాను. ఏది నిజమైన అభివృద్ధి? రోడ్లు వేసే చోట మనుషులకు ఉపాధి దొరుకుతుందన్నారు. అన్ని పనులు యంత్రాలతో జరిపిస్తుంటే, ఇంక మనుషులకు ఏం పని దొరుకుతుంది? 'స్వర్ణ చతుర్భుజి' దేశానికి చేసిన మేలేమోగాని, మా ఊరిని మాత్రం చీల్చేసింది. దీనికి కారణం ఎవరు? పరోక్షంగా నేనే కదా? "నేషనల్ హైవే డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్"లో పెట్టుబడి పెట్టిన వాళ్ళలో నేనూ ఉన్నానని తెలిస్తే, ఈశ్వరుడు నాతో మాట్లాడుతాడా? కాసేపయ్యాక ఓ పదివేల రూపాయిలు తీసి ఈశ్వరుడికి ఇవ్వ బోయాను. వాడా డబ్బు తీసుకోడానికి నిరాకరించాడు.

"పోనీ నీ కోసం కాకపోతే, ఊరి కోసం ఖర్చు చెయ్యి" అని అన్నాను.

"మరోలా అనుకోకురా! ఈ చిన్న మొత్తంతో నేను ఏమీ సాధించలేను. దానికి బదులుగా విదేశాలలో స్థిరపడ్డ మీలాంటి వాళ్ళు మీ సొంత ఊర్లని దత్తత తీసుకుని ఇక్కడి అభివృద్ధి పనులను మీరే స్వయంగా చేపట్టవచ్చు కదా? ఊరికి ఉపకారం చేయాలంటే ఎన్నో విధాలుగా చేయచ్చు. స్కూలు పెట్టించు లేదా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే పారిశ్రామిక శిక్షణా సంస్థలను స్థాపించవచ్చు. రక్షిత మంచి నీటి సౌకర్యం కల్పించవచ్చు. వీధి లైట్లు వేయించవచ్చు. ఇదంతా ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదు. నీలాంటి వాళ్ళు, మాతృభూమి మీద అభిమానం ఉన్నవాళ్ళు ఓ పదిమంది పూనుకుని చేయాల్సిన కార్యక్రమం! ఆలోచించు. నిన్ను వెంటనే నిర్ణయం తీసుకోమనడం లేదు. నిదానంగా ఆలోచించి తగిన నిర్ణయం తీసుకో!" అంటూ నా భుజం తట్టాడు.

ఈశ్వరుడు చెప్పిన మాటలు నా తలకెక్కాయి. వాడి దగ్గర వీడ్కోలు తీసుకుని బయల్దేరాను. పైన రోడ్డు మీద టాక్సీ డ్రైవర్ నా కోసం ఎదురుచూస్తున్నాడు.

"సార్, కిందకి దిగడానికి కొంచెం ముందు నుంచి మట్టిరోడ్డు ఉంది. కాని మీరు ఏ క్షణంలో వస్తారో తెలియక ఇక్కడే ఉండిపోయాను" అని అంటూ, "బయల్దేరుదామా సార్?" అని అడిగాడు.

"వెడదాం" అంటూ తలూపి నేను టాక్సీలో కూర్చున్నాను. స్వర్ణ చతుర్భుజి రహదారి ఇప్పుడు నాకో గమ్యాన్ని నిర్దేశించింది. ఆ దిశగా నా ప్రయాణం మొదలైంది. ❋